క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో తొలిఏకాదశి పూజలు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక కొర్రపాడు రోడ్డులోని ఇస్కాన్ కేంద్రంలో శ్రీకృష్ణ బలరాములకు విశేష పూజాకార్యక్రమాలను నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. పూరీ జగన్నాథ స్వామిగా అలంకరించారు. అగస్త్యేశ్వరాలయంలో తొలి ఏకాదశి సందర్భంగా అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో అగస్త్యేశ్వరస్వామి, రాజరాజేశ్వరిదేవిలకు విశేష అభిషేకాలను నిర్వహించారు. అలాగే అమ్మవారి ఉత్సవ మూర్తిని విశేష అలంకరణ చేసి సారె సమర్పించారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ సహాయ కమిషనర్ వెంకటసుబ్బయ్య, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు. సుబ్బిరెడ్డి కొట్టాలలోని చౌడేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు అలంకరణ చేశారు. అమ్మవారికి పల్లకిపై సారెను ఊరేగింపుగా తీసుకువచ్చి సమర్పించారు. లైటుపాలెం సెంటర్‌లోని కైవల్య సత్సంగ్ ఎంపీఎస్ ధ్యాన కేంద్రంలో కైవల్య తీర్థస్వామి గురుపూజోత్సవాల సందర్భంగా గురువుల విశిష్టత, ఉపనిషత్తులు, ఏకాదశి ప్రాముఖ్యతను వివరించారు.

కాశీ రహస్యం గ్రంథం ఆవిష్కరణ

ప్రొద్దుటూరు : పట్టణానికి చెందిన ప్రముఖ రచయిత డాక్టర్ ఎం.ప్రభాకర్ రచించిన 'కాశీ రహస్యం' గ్రంథాన్ని ఆదివారం విజయవాడ గవర్నర్ బంగ్లా వద్ద ఉన్న ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. గ్రంథాన్ని ఆవిష్కరించిన వారిలో ఐజీఎఫ్ పోలీస్ కేవీ మోహన్‌రావు, రిటైర్డు రైతు సాధికారత శాఖ సీఈఓ రామారావు, రిటైర్డు ఐపీఎస్ ఎం.రవీంద్రబాబు, ఐపీఎస్ డాక్టర్ శ్రీనివాసరావు, రిటైర్డు జాయింట్ కలెక్టర్ శేషయ్య, రిటైర్డు డీజీపీ ఆఫీసు జాయింట్ డైరెక్టర్ సురేంద్రబాబు, అడిషనల్ సెక్రటరీ మురళీకృష్ణ, ఐఆర్ఎస్ శ్రీసాయి షణ్ముఖ ఉన్నారు. అనంతరం వక్తలు పుస్తక పరిచయం చేసి మాట్లాడారు.

ఆదర్శప్రాయుడు జగ్జీవన్‌రామ్

బద్వేలు అర్బన్ : మాజీ ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ నేటితరానికి ఆదర్శప్రాయుడు అని మాదిగ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు యర్రబల్లెఓబయ్య, సీనియర్ దళిత నాయకుడు ఎం.పిచ్చయ్య పేర్కొన్నారు. జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం స్థానిక సిద్ధవటం రోడ్డులోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి దళిత ఉప ప్రధానిగా జగ్జీవన్‌రామ్ చేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య నాయకులు డాక్టర్ హెచ్.వెంకటసుబ్బయ్య, జయచంద్రబాబు, జాలగురయ్య, జయచంద్ర, సీనియర్ దళిత నాయకులు కేశవయ్య, ఓ.ఎస్.వి.ప్రసాద్, రాజేంద్రప్రసాద్, ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

9న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

ప్రొద్దుటూరు కల్చరల్ : ఈనెల 9న దేశ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మెలో వ్యవసాయ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.అన్వేష్, మండల నాయకుడు డేవిడ్ తెలిపారు. ఆదివారం స్థానిక వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో సమ్మెకు సంబంధించిన కరపత్రాలను వారు విడుదల చేసి మాట్లాడారు. ఉపాధి హామీ పథకం కూలీలకు నాలుగు నెలలైనా వేతనాలు చెల్లించడం లేదన్నారు. నిధులను తగ్గించి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. ఉపాధి హామీ పథకానికి ఏడాదికి రూ.2లక్షల కోట్లు కేటాయించాలని, ఏడాదికి 200 రోజుల పనిదినాలు కల్పించి రోజుకు రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఎన్‌జీవో అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

బద్వేలు అర్బన్ : స్థానిక ఎన్‌జీవో హోంలో ఆదివారం నిర్వహించిన బద్వేలు తాలూకా ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఇందులో ఎన్‌జీవో అసోసియేషన్ తాలూకా అధ్యక్షుడుగా టి.నరసింహారెడ్డి, సహ అధ్యక్షుడుగా ఎస్.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసరెడ్డి, మల్లికార్జునరావు, వెంగయ్య, బాలుడు, వెంకటమ్మ, హరికృష్ణ, జాయింట్ సెక్రటరీలుగా కృష్ణశర్మ, బ్రహ్మానందరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నారాయణ, లక్ష్మీనరసమ్మ, కరీముల్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వెంకటేశ్వర్లు, కోశాధికారిగా రమణయ్య, డీఈసీ మెంబర్‌గా చిరంజీవి ఎన్నికై నట్లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన నిత్యపూజయ్య, నరసింహారెడ్డి, రవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బి.శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్‌యాదవ్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

మాదిగ ఉద్యోగుల మండల కమిటీ ఎన్నిక

మైదుకూరు : మైదుకూరులో ఆదివారం మాదిగ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాదిగ ఉద్యోగుల సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ మండల అధ్యక్షుడిగా నారు సురేష్, ఉపాధ్యక్షుడుగా బాలసుబ్బయ్య, ప్రధాన కార్యదర్శిగా మన్నేపల్లి గోపాల్, సహాయ కార్యదర్శి రామకృష్ణ, కోశాధికారిగా ప్రవీణ్, కార్యవర్గ సభ్యుడిగా రాజేష్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు ఓబులేసు, గౌరవ సలహాదారుడు ఎం.లక్ష్మయ్య, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి బాలాజీ, బాబు, జిల్లా అధ్యక్షుడు పి.బాబు పాల్గొన్నారు.

చంద్రబాబు మోసాలను ప్రజల్లోకి తీసుకెళదాం

వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథరెడ్డి



క్యూఆర్‌కోడ్ పోస్టర్లను విడుదల చేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథరెడ్డి, ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ



కార్యక్రమానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు

బద్వేలు అర్బన్ : ఎన్నికల సమయంలో ఆచరణకు సాధ్యం కాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక హామీలను అమలు చేయకుండా చంద్రబాబు చేస్తున్న మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళదామని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం బయనపల్లె సమీపంలోని బొజ్జిరెడ్డి ఫంక్షన్ హాలులో ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ ఆధ్వర్యంలో నిర్వహించిన బద్వేలు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన.. రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో క్యూఆర్‌కోడ్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు కావస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేశారని మండిపడ్డారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కులం, మతం, పార్టీ చూడకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేశారని గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం అధికారంలో ఉన్న చంద్రబాబు వైఎస్సార్‌సీపీ వాళ్లకు పనులు చేయవద్దని బహిరంగంగానే చెప్పడం దారుణమన్నారు. ఈ నెల 14 నుంచి ప్రారంభం కానున్న బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ఇచ్చిన హామీలు అందరికీ చేరాయా లేదా అని అడగడంతో పాటు క్యూఆర్‌కోడ్ స్కాన్ చేయించి కూటమి ఏడాది పాలనలో ప్రజలు ఎంతమేర నష్టపోయారో వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో..

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో బద్వేలు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 90 వేల కుటుంబాలకు రూ.2,229 కోట్లు వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఐదేళ్ల కాలంలో అందజేశామని గుర్తుచేశారు. త్వరలో ప్రారంభం కానున్న బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో నియోజకవర్గంలోని 90 వేల కుటుంబాలను కలిసి గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి, ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి మధ్య తేడాలను వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తొలుత దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్యరెడ్డి, వైఎస్సార్‌సీపీ బద్వేలు మున్సిపాలిటీ, ఆయా మండలాల అధ్యక్షులు సుందర్‌రామిరెడ్డి, మల్లేశ్వర్‌రెడ్డి, సి.బాషా, ప్రభాకర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, హనుమంతరెడ్డి, సగిలి సుదర్శన్, నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి అరాచకాలను సమష్టిగా ఎదుర్కొంటాం

కూటమి ప్రభుత్వ అరాచకాలను, కక్ష్యపూరిత చర్యలను సమష్టిగా ఎదుర్కొంటామని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథరెడ్డి పేర్కొన్నారు. ఇటీవల బయనపల్లె గ్రామంలో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు కూల్చివేసిన వైఎస్సార్‌సీపీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డికి చెందిన ఇంటిని, పట్టణంలోని విద్యానగర్ సమీపంలో అక్రమ నిర్మాణాలంటూ మున్సిపల్ అధికారులు సీజ్ చేసిన జెడ్పీటీసీ చిన్నపోలిరెడ్డి, ఆయన బంధువుల ఇళ్లను ఆదివారం ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ నాయకులపై రాజకీయ కక్షలో భాగంగానే టీడీపీ నేతలు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని, రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుందనేదానికి ఇదొక నిదర్శనమని అన్నారు. అధికారం ఏ పార్టీకి శాశ్వతం కాదని, అధికారులు కూడా ఆ విషయాన్ని గుర్తించి చట్టప్రకారం నడుచుకోవాలని సూచించారు. తప్పుడు కేసులకు, కక్షపూరిత వేధింపులకు భయపడే ప్రసక్తే లేదని, నాయకులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.

ఘనంగా గ్రామోత్సవం



గ్రామోత్సవంలో శ్రీసద్గురు సమర్థనారాయణ

ప్రొద్దుటూరు రూరల్ : మండలంలోని ఉప్పరపల్లెలోని శ్రీసద్గురు సమర్థనారాయణ ఆశ్రమంలో ఆదివారం శ్రీసద్గురు సమర్థనారాయణ మహారాజుల వారి 35వ ఆరాధన ఉత్సవాల్లో భాగంగా స్వామివారి గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని విశేష అభిషేకాలు, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సద్గురు సమర్థనారాయణ మహారాజుల చిత్రపటాన్ని అలంకరించి మంగళవాయిద్యాల మధ్య గ్రామోత్సవం నిర్వహించారు. చిన్నారుల కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది. ఆశ్రమాధిపతి గోపాలస్వామి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.

కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి



నినాదాలు చేస్తున్న సీఐటీయూ నాయకులు

బద్వేలు అర్బన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈ నెల 9న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆదివారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ కార్మికులతో నిర్వహించిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ కార్మికులు ఎన్నో ఏళ్ళు పోరాడి సాధించుకున్న చట్టాలను బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని, కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు బానిసలుగా మార్చేందుకు నాలుగు లేబర్‌కోడ్‌లను తెచ్చిందని అన్నారు. అలాగే ఆప్కాస్ సంస్థను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించే చర్యలను విడనాడాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. ఈ నెల 9న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కె.నాగేంద్రబాబు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు శ్యాంప్రవీణ్, డి.నాగేంద్రబాబు, కార్యనిర్వాహక అధ్యక్షుడు హరి, కోశాధికారి శివకుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, దేవమ్మ, కార్యదర్శులు సత్యరాజ్, బాలయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రెడ్డి కార్పొరేషన్‌కు చైర్మన్‌ను నియమించాలి



మాట్లాడుతున్న అఖిల భారత రెడ్డి సంఘం నాయకులు

ప్రొద్దుటూరు : రెడ్డి కార్పొరేషన్ ప్రభుత్వం తక్షణమే చైర్మన్‌ను నియమించాలని అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నారుపల్లె జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మురుకూటి రామభూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక ఎన్జీఓ హోంలో ఆదివారం అఖిల భారత రెడ్డి సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో చాలా మంది రెడ్లు నిరుపేదలుగా ఉన్నారని, వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు. రెడ్డి కార్పొరేషన్ ద్వారా పేద రెడ్లకు అవసరమైన రుణాలను మంజూరు కోసం ప్రభుత్వం రూ.2వేల కోట్లు కేటాయించాలన్నారు. రెడ్ల హక్కుల సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలని తెలిపారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో అఖిల భారత రెడ్డి సంఘం కమిటీలను నియమిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లదిమ్మురెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కోశాధికారి పొన్నపురెడ్డి శకుంతల రెడ్డి, నాయకులు గజ్జల వేమారెడ్డి, మూలె వెంకటరమణారెడ్డి, బొమ్ము లక్ష్మి పుల్లారెడ్డి, జ్యోతిక రెడ్డి, నంద్యాల చంద్రశేఖర్‌రెడ్డి, దాదన సుబ్బారెడ్డి, బొల్లవరం నారాయణరెడ్డి, లక్ష్మిరెడ్డి, నారుపల్లె లక్ష్మీనారాయణరెడ్డి, అమ్మిరెడ్డి చిన్న అంకిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, అమరనాథ్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



ఉచిత వైద్య శిబిరం ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

చాపాడు : గ్రామీణ ప్రాంతాలలో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రుల వారు నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నక్కలదిన్నె గ్రామం వద్ద గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆదివారం మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరుకు చెందిన శ్రీశ్రీ హోలిస్టిక్ హాస్పిటల్ వైద్య బృందం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి శిబిరాల్లో అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించుకోవచ్చని, అనంతరం అవసరమైన చికిత్సను ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా చేయించుకోవచ్చన్నారు. అనంతరం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డా.ఓబులేసు, మండల అధ్యక్షులు లక్షుమయ్య, ప్రొద్దుటూరు శివాలయ మాజీ చైర్మన్ రాంప్రసాద్‌రెడ్డి, హోలిస్టిక్ వైద్యులు డా.బి.రాజేశేఖర్, డా.డి.హరీష్ బాబు, డా.జి.నాగేశేఖర్‌రెడ్డి, డా.బీఎల్ఎన్ రెడ్డి, డా.వి.ఎస్.హరి, డా.ఎల్.వెంకటేశ్వర్‌రెడ్డి, డా.టి.జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి



డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు

ప్రొద్దుటూరు : స్థానిక బీజేపీ కార్యాలయంలో ఆదివారం భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు, మాజీ కేంద్రమంత్రి డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆయన చిత్రటానికి బీజేపీ నాయకులు పూలు సమర్పించి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు వంకధార నరేంద్రరావు మాట్లాడుతూ శ్యాంప్రసాద్ ముఖర్జీ జీవితం దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకమన్నారు. ఆర్టికల్ 370కి వ్యతిరేకంగా ఆయన ఉద్యమం చేశారని, ఆయన ఆశయాన్ని ప్రధాని నరేంద్రమోదీ ఆర్టికల్ 370ని రద్దు చేసి నెరవేర్చారన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

యాదయ్య కృషి చిరస్మరణీయం



పదోన్నతి పొందిన నాగేశ్వర్‌రావును సన్మానిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు

బద్వేలు అర్బన్ : ఫిజికల్ డైరెక్టర్లకు ప్రధానోపాధ్యాయుల పదోన్నతులు రావడానికి వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం పూర్వ అధ్యక్షులు దివంగత యాదయ్య కృషి చిరస్మరణీయమని వ్యాయామ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కిరణ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ సభా భవనంలో ఇటీవల ఫిజికల్ డైరెక్టర్ నుండి ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన చింతలనాగేశ్వర్‌రావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టుల ఉన్నతీకరణ, పీడీలకు పాఠశాల సహాయకులుగా, ప్రధానోపాధ్యాయ పోస్టుల పదోన్నతులకు యాదయ్య చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు రమేష్‌యాదవ్, బద్వేలు నియోజకవర్గ స్కూల్ గేమ్స్ కన్వీనర్ బాలయ్య, నియోజకవర్గ అధ్యక్షుడు సుబ్బారావు, నాయకులు మహబూబ్‌బాషా, కొండయ్య, ప్రభాకర్, గురయ్య, వెంకటరమణ, పీరాన్‌సాహెబ్, ప్రవీణ్‌కుమార్, ఆయా మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ బకాయిలపై స్పెషల్ డ్రైవ్

చాపాడు : మండల పరిధి బద్రిపల్లె గ్రామ పంచాయతీలోని ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సోమవారం విద్యుత్ బకాయిల వసూళ్లపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ట్రాన్స్ కో జేఈ నరేంద్రరెడ్డి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో గత కొన్నేళ్లుగా విద్యుత్ బకాయిలు చెల్లించని చాలా మంది లబ్ధిదారులు ఉన్నారన్నారు. వీరందరితో విద్యుత్ బకాయిలు చెల్లించే విధంగా సోమవారం ఉదయం 9 గంటల నుంచి కాలనీల్లో ట్రాన్స్ కో సిబ్బంది స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి సమరశీల పోరాటాలు

బద్వేలు అర్బన్ : జిల్లా సమగ్రాభివృద్ధికి, పాలక ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు వేదికగా బద్వేలులో ఈ నెల 22 నుండి 24వ తేదీ వరకు జరగబోవు సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వి.వీరశేఖర్ పేర్కొన్నారు. సీపీఐ జిల్లా మహాసభల సందర్భంగా ఆదివారం పట్టణంలో గడపకు గడపకు విరాళాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 డిసెంబర్ 26 నాటికి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని శత జయంతి ఉత్సవాలు నిర్వహించుకోబోతున్న సీపీఐ పార్టీ నాటి నుండి నేటి వరకు కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు కొనసాగిస్తోందని అన్నారు. ఇదే సమయంలో పాలక ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి బాలు, సహాయ కార్యదర్శి నాగరాజు, ఏరియా కార్యవర్గ సభ్యులు పి.వి.రమణ, ఇమ్మానుయేల్, వెంకటరమణ, విజయమ్మ, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరుబాట



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న యూఈఈయూ నాయకులు

మైదుకూరు : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 9న సమ్మె నిర్వహిస్తున్నట్టు యునైటెడ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు తెలిపారు. ఆదివారం మైదుకూరు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సమ్మె పోస్టర్లను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 4 డీఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈపీఎఫ్ నుంచి జీపీఎఫ్ అమలు చేయాలన్నారు. 2014 కోర్టు పెండింగ్‌లో ఉన్న జేఎల్ఎం, గ్రేడ్-2 జేఎల్ఎంలకు వెంటనే పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. కడపలో విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజినీర్ కార్యాలయం వద్ద 9న నిర్వహించే సమ్మెను విద్యుత్ కార్మికులు, ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు బీఎస్ నాగసుబ్బయ్య, డిస్కం కార్యదర్శి శీలం సుబ్బరాయుడు, మైదుకూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి నాయబ్ రసూల్, కోశాధికారి నాగమల్లయ్య, సుబ్బరాయుడు, కమాల్ బాషా, సుధాకర్‌రెడ్డి, నాగ సురేష్, సీఐటీయూ నాయకుడు శీలం అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

పెంపుడు జంతువులకు యాంటి రేబిస్ టీకాలు



కుక్కకు యాంటి రేబిస్ టీకా వేస్తున్న డాక్టర్

ప్రొద్దుటూరు : మండలంలోని గోపవరం గ్రామ సమీపంలో ఉన్న ప్రభుత్వ పశువైద్య కళాశాలలో ఆదివారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా ఉచిత యాంటి రేబిస్ టీకాల శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాసప్రసాద్ మాట్లాడుతూ మానవులు-జంతువుల మధ్య సంక్రమించే వ్యాధులను జూనోటిక్ వ్యాధులు అంటారని తెలిపారు. పెంపుడు జంతువుల ద్వారా సంభవించే జూనోటిక్ వ్యాధుల గురించి, వాటి నివారణపై అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో 131 పెంపుడు ఉచితంగా జంతువులకు యాంటి రేబిస్ టీకాలు వేశారు. పశువైద్య చికిత్స సముదాయం విభాగాధిపతి డాక్టర్ కె.అనూష, డాక్టర్ కేఎస్ సాయికృష్ణ, డాక్టర్ బి.సురేంద్ర, డాక్టర్ అంజలి, తృతీయ, ఆఖరి సంవత్సరం, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

జూనోటిక్ వ్యాధులను నిరోధిద్దాం

ప్రొద్దుటూరు క్రైం : జూనోటిక్ వ్యాధులను నిరోధించాల్సిన అవసరముందని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ గీతా తెలిపారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా ఆదివారం పట్టణంలోని శ్రీరాములపేటలో అవగాహన కార్యక్రమం, ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ మాట్లాడుతూ జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధిని జూనోటిక్ వ్యాధి అంటారన్నారు. వైద్యాధికారి భరత్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో పెద్ద సరిగెత్తు



అంబవరంలో పీర్లను ఊరేగిస్తున్న భక్తులు



రాజుపాళెం : తొండలదిన్నెలో పీర్లకు పూజలు చేస్తున్న భక్తులు



మదూరులో పీర్ల సన్నిధిలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కాశినాయన : మొహర్రం వేడుకల్లో భాగంగా పెద్ద సరిగెత్తు వేడుకలను మండలంలోని గొంటువారిపల్లె, అంబవరం, బాలాయపల్లె, వరికుంట్ల గ్రామాల్లో ఆదివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. పీర్ల గుండంలో కట్టెలు తోలి నిప్పు అంటించారు. అనంతరం పీర్లను ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. భక్తులు తమ కోరికలను తీర్చుకోవడానికి చక్కెర, బెల్లం, బొరుగులు చదివింపులు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆహ్వానం

పోరుమామిళ్ల : పట్టణంలోని ఉద్దికట్టవీధిలోని మౌలాలిస్వామి దర్గా పీర్లపండుగ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జమాల్‌బాషా ఆధ్వర్యంలో ఆదివారం కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డిని ఆహ్వానించారు. పార్టీ కార్యాలయంలో కమిటీ సభ్యులు ఎమ్మెల్సీని కలసి పీర్ల పండుగ ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు. మాహిర్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు రాజీవ్‌బాష, మైనారిటి సెల్ అధ్యక్షులు మస్తాన్ పాల్గొన్నారు.

వైభవంగా మొహర్రం వేడుకలు


రాజుపాళెం : మండలంలోని టంగుటూరు గ్రామంలో ఆదివారం మొహర్రం వేడుకలను గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. ముందుగా పీర్ల చావిడి వద్ద నుంచి బాబాపకృద్దీన్‌స్వామి పీరును ప్రత్యేకంగా అలంకరించి అనంతరం బ్రహ్మయ్యస్వామి, కొంతమంది భక్తులు వైభవంగా ఊరేగించారు. ఈ వేడుకలో కులమతాలకు అతీతంగా గ్రామస్తులంతా కలిసి రంగులు చల్లుకుంటూ ఎంతో ఆనందంగా పండుగను జరుపుకున్నారు. ప్రొద్దుటూరు రూరల్ సీఐ బాల మద్దిలేటి, ఎస్ఐ వెంకటరమణ బందోబస్తు నిర్వహించారు. అలాగే తొండలదిన్నె గ్రామంలో పీర్ల పండుగను ఘనంగా నిర్వహించారు. ముందుగా గొంగటిస్వామి పీరును పూలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం పీర్లను గ్రామంలో డప్పు వాయిద్యాల నడుమ రంగులు చల్లుకుంటూ ఊరేగించారు.

ఘనంగా పీర్ల పండుగ

చాపాడు : మండల పరిధిలోని మదూరు, చాపాడు గ్రామాలలో పీర్ల పండుగ ఘనంగా నిర్వహిస్తున్నారు. మదూరు గ్రామంలో శనివారం రాత్రి పెద్ద సరిగెత్తు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం సాయంత్రం గ్రామంలో పీర్ల ఊరేగింపు నిర్వహించి ఏటికి సాగనంపారు. స్థానిక నాయకులు, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మదూరు వినయ్‌కుమార్‌రెడ్డి, రామిరెడ్డి, బాబురెడ్డి పీర్ల సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చాపాడు ఆదివారం రాత్రి చిన్న సరిగెత్తు ఉత్సవం ఘనంగా నిర్వహించారు.

పైసలిస్తేనే పట్టాదారు పాసుపుస్తకం!

- రైతులను డిమాండ్ చేస్తున్న వీఆర్‌ఓ
- తహసీల్దారుకు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం



Replacement of Pattadhar Pass book Receipt

Note: 1. As per G.O.MS No 17, dated 6th March, 2019, the scanning charges beyond 4 pages has been revised to Rs. 5/- per page for uploading documents. The scanning charges up to 4 pages is free of cost.
2. Asking Bribe? - Call ACB 1064 or send a mail to complaints-acb@ap.gov.in

పట్టాదారు పాసుపుస్తకం కోసం మీసేవలో దరఖాస్తు చేసుకున్న ఆవుల వెంగమ్మ చలానా రశీదు



Replacement of Pattadhar Pass book Receipt

Note: 1. As per G.O.MS No 17, dated 6th March, 2019, the scanning charges beyond 4 pages has been revised to Rs. 5/- per page for uploading documents. The scanning charges up to 4 pages is free of cost.
2. Asking Bribe? - Call ACB 1064 or send a mail to complaints-acb@ap.gov.in

పట్టాదారు పాసుపుస్తకం కోసం మీసేవలో దరఖాస్తు చేసుకున్న భారతి చలానా రశీదు

గోపవరం : స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా రెవెన్యూశాఖలో ఇప్పటికీ మార్పు రావడం లేదు. ఆ శాఖ పనితీరుపై అనేక ఆరోపణలు వస్తున్నా అధికారులు, సిబ్బందిలో ఎలాంటి చలనం లేదు. ఇవన్నీ మామూలే అన్నట్లుగా ఏ సర్టిఫికెట్ కావాలన్నా వారికి ఇవ్వాల్సింది వారికి ముట్టచెబితేనే పని అవుతుందనే విమర్శలు వస్తున్నాయి. వివరాల్లోకి వెళితే మండలంలోని బేతాయపల్లె గ్రామానికి చెందిన ఆవుల వెంగమ్మ భర్త ఆవుల రమణయ్య మృతిచెందాడు. అతని పేరు మీద ఉన్న 4.12 ఎకరాల పట్టా భూమిని తన పేరు మీద మార్చుకునేందుకు మ్యుటేషన్ కోసం వెంగమ్మ, ఆమె కుమార్తె చిదగాని భారతి దరఖాస్తు చేసుకున్నారు. అలాగే చిదగాని భారతి 49 సెంట్లు పట్టా భూమిని రిజిస్ట్రేషన్ ద్వారా కొనుగోలు చేయడం జరిగింది. దీనికి సంబంధించి మ్యుటేషన్ కోసం రిజిస్టర్ డ్యాకుమెంటు ఇచ్చి దరఖాస్తు చేసుకున్నారు.

తహసీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు

వీరిద్దరికి సంబంధించిన భూములను మ్యుటేషన్ చేయాలంటే వీఆర్‌ఓ డబ్బులు అడిగారని, ఆయనకు రూ.11,500 నగదు ఇచ్చామని వెంగమ్మ, భారతి తెలిపారు. దీంతో ఈ ఏడాది ఏప్రిల్‌లో మ్యుటేషన్ అయింది. పట్టాదారు పాసుపుస్తకం కోసం మే నెలలో మీసేవలో చలానా చెల్లించారు. మీసేవలో చలానా కట్టిన వారం రోజుల్లోపు పాసుపుస్తకాలు రైతుకు అందాల్సి ఉంది. అయితే నెల గడిచినప్పటికీ పాసుపుస్తకాలు రాకపోవడంతో సంబంధిత రైతు వీఆర్‌ఓను సంప్రదించారు. పాసుపుస్తకాలు రావాలంటే మళ్లీ పైసలివ్వాల్సిందేనని, లేదంటే రిజెక్ట్ చేస్తామని దురుసుగా సమాధానమిచ్చారని రైతులు చెబుతున్నారు. దీంతో రైతు స్వయంగా తహసీల్దారును కలిసి మ్యుటేషన్‌కు వీఆర్‌ఓ అడిగినంత నగదును ఇచ్చామని, పాసుపుస్తకాలు రావాలంటే మళ్లీ నగదును డిమాండ్ చేస్తున్నాడని చెప్పారు. వీఆర్‌ఓతో మాట్లాడి సమస్యను పరిష్కస్తామని తహసీల్దారు రైతుకు చెప్పడం జరిగింది. అయినా కూడా సమస్య పరిష్కారం కాకపోవడంతో మరోసారి తహసీల్దారును వారు కలిశారు. అయినా కూడా ఇప్పటి వరకు పాసుపుస్తకాలు రాలేదని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఈ విషయంపై తహసీల్దారు త్రిభువన్‌రెడ్డిని సాక్షి వివరణ కోరగా మ్యుటేషన్ కోసం తాను పైసా కూడా తీసుకోలేదని, సంబంధిత వీఆర్‌ఓతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు.